శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఓటరు జాబితాలో సవరణలు త్వరితగతిన పూర్తి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్3,ప్రభాతవార్త** ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగా అందుకున్న ఫారం7,8ల ద్వారా సవరించాల్సిన మార్పు చేర్పులను పెండింగు లేకుండా పూర్తి చేయాలని,విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ ఎన్నికల విభాగం సిబ్బందిని హెచ్చరించారు.ఎన్నికల నిర్వహణప్రక్రియ పురోగతిపై సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫారం7 ద్వారా 500,ఫారం 8 ద్వారా 1300 సవరణలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ఎన్నికల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు.పెండింగ్‌లో ఉన్న ఫారంలను క్షుణంగా పరిశీలించి ఒక్కరోజులోనే అధికారుల లాగిన్‌కి బదిలీ చేయాలని బిఎల్ఎలను కమిషనర్ ఆదేశించారు.కేంద్ర ఎన్నికల సంఘం నిర్ధేశించిన గడువులోగా నగరపాలక సంస్థ పరిధిలోని ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని క్రమశిక్షణగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఏఈఆర్ఓలు,సూపర్ వైజర్లు,బిఎల్ఓలు,నగరపాలక సంస్థ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## తెల్లరాయి క్వార్జ్ తరలిస్తున్న లారీలపై దాడులు

**సైదాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త** మండలంలోని సరైన పత్రాలు లేకుండా తెల్లరాయి తరలిస్తున్న వాహనాలపై గురువారం రాత్రి మైనింగ్ ప్రత్యేక బృందం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా తెల్లరాయి క్వార్జ్ తరలిస్తున్న 8 లారీలను సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. అయితే అన్ని పత్రాలు ఉన్నా కావాలనే తమ వాహనాలను ఆపి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ పలు మైనింగ్ యాజమాన్యం ఆరోపిస్తున్నారు. దీనిపై మైనింగ్ అధికారులను అడిగితే వారి నుంచి సరైన సమాధానం రావడం లేదని, దీని వెనుక అధికార పార్టీ పెద్దలు హస్తం ఉన్నట్లు మైనింగ్ యాజమాన్యం విమర్శలు వినిపిస్తున్నారు.

## రంగన్నపాడులో గంధమహోత్సవ వేడుకలు



**అనుమసముద్రంపేట,నవంబర్3,ప్రభాతవార్త :** మండలంలోని రంగన్నపాడులో శుక్రవారం మహబూబ్ సుబహాని గంధ మహోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగానిషాన్ వద్దనుండి గంధాన్ని జెండాలను తీసుకొని గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపుగా తిరిగి నిషానీ వద్దకు చేరుకొని సలాములు చదివి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహజించారు. అనంతరం భక్తులకు గంధాన్ని పంపిణీ చేశారు. అంతకుముందు రాత్రి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## వైభవంగా గంగమ్మతల్లి గ్రామోత్సవం



**వింజమూరు,నవంబర్3,ప్రభాతవార్త :** వింజమూరు గంగమిట్ట ప్రాంతంలో భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్న పురాతన చరిత కలిగిన గంగమ్మ తల్లి తిరునాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం నుండి ఆదివారం వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఉదయాన్నే నిలుపు, అమ్మవారు జలిదిలోకి వెళ్ళడం, సాయంత్రం వీరతాళ్ళు, కోలాటం,భజనలు , బాణాసంచా మోతల, తప్పెట్లు, తాళాల నడుమ కనీవినీ ఎరుగని రీతిలో గ్రామోత్సవం నిర్వహించారు . 4వ తేదీ శనివారం జమ్మివృక్షం వద్ద పూజాకైంకర్యాలు, ఆదివారం పొంగళ్ళు పెట్టి నైవేధ్యాలు సమర్పించడం, సాయంత్రం దేవాలయం చుట్టూ బండ్లు తిరుగుతాయని గంగమ్మతల్లి భక్తబృందం తెలిపారు. అమ్మవారి ఉత్సవానికి వింజమూరు మండల ప్రజలు వేలాదిగా తరలివచ్చి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆయన కోరారు ,

## బిఎల్‌ఒలతో ఆర్‌డిఒ సమావేశం



**సంగం నవంబర్ 3 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఓటు నమోదుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలను బిఎల్‌ఓలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈనెల 4,5 తేదిలలోపోలింగ్ బూత్‌లలో జరిగే ఎలక్షన్ ప్రత్యేక క్యాంపులను పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు.18 నుండి 21 సంవత్సరాలలోపు యువతీ యువకులు ఎలక్షన్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సంగం సచివాలయాన్ని ఆకస్మికంగా తనీకి నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు ప్రవీణ్‌కుమార్ ,అశోక్‌కుమార్,ఆర్‌ఐ రాజ నారాయణ, సిబ్బంది పాల్గోన్నారు.

## ఏ అవసరం వచ్చినా నేరుగా కలవండి




**నెల్లూరు నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** ఏవరికి ఏమి అవసరం వచ్చినా తక్షణమే నేరుగా నన్ను కలవవచ్చని కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో నారాయణ టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ఎలా చేయాలనే దానిపై వారికి దిశ నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజల నుండి మంచి స్పందన వస్తోందన్నారు. ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నగరంలోని 28 డివిజన్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి నూతన ఓటర్లను చేర్చేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న టీడీపీ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ఫలాలను తెలియచేసి రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పిటీసీ ముప్పాళ్ళ విజేతరెడ్డి, నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## అచీవ్మెంట్ సర్వే పరిశీలన



**కలువాయి నవంబర్ 3 ప్రభాతవార్త** కలువాయి డాన్‌బోస్కో హైస్కూల్‌లో 2,6,9 తరగతులకు శుక్రవారం నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే నమూనా పరీక్షను మండల విద్యాశాఖాధికారి ,2 జి .శేషగిరిరావు పరిశీలించారు.అనంతం విద్యార్థులతో ఆయన మాట్లాడుతు బాలికలు విద్యతోపాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని సూచించారు. అదే విధంగా విద్యలో ఎలా రాణించాలి తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సిఆర్‌పి మహేష్, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# సిబ్బంది సంక్షేమమే తమ కర్తవ్యం

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 3, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది సంక్షేమానికి నిత్యం కృషి చేస్తామని స్పష్టం చేశారు. వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసు వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీలను స్వయంగా స్వీకరించి, సమగ్రంగా విని, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించిన ఎస్పీ. డిజర్షన్ నుండి విధులకు తీసుకోవడం, ప్రమోషన్ బదిలీలు, సర్వీసు సంబంధిత సమస్యలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, డిప్యుటేషన్, భద్రత, హౌసింగ్ లోను సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు సంబంధిత అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలి

**నెల్లూరు టౌన్, నవంబర్3, ప్రభాతవార్త** బీసీ సంక్షేమ వసతి గృహాలు నిర్వహణ పట్ల సహాయ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించి సమస్యలు ఏమైనా ఉంటే తక్షణమే పరిష్కరించాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య సూచించారు.

శుక్రవారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని బీసీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో ఆయన కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయ సంక్షేమ శాఖ అధికారులు తప్పనిసరిగా కేటాయించిన మేరకు ప్రతి నెల తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించాలని అక్కడ ఏమైనా



సమస్యలు ఉంటే తమ పరిధిలో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని పరిధి దాటిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. వసతి గృహాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా వసతి గృహ సంరక్షకులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు సమయపాలన తప్పనిసరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఏ మేరకు అందుతున్నాయో ఎప్పటికప్పుడు సహాయ సంక్షేమ అధికారులు తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు పట్టిని సందర్శన సమయంలో తప్పని సరిగా పరిశీలించాలని ఆదేశించారు. కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారులు తేజోవతి, సుధాకర్, శ్రీదేవి, ప్రసూన, ట్రైనింగ్ డీబీసీడబ్ల్యూఓ శివలీలలు పాల్గొన్నారు.

# జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ గుంటకట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలన్నారు. వంటలను తయారు చేసే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు. - సీస్ పరీక్షను పరిశీలించిన సీఈవో స్థానిక గుంటకట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జరుగుతున్న సీస్ పరీక్షను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు రాస్తున్న జవాబు పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందకే ప్రభుత్వం ఈ పరీక్షను నిర్వహించేలా చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్3,ప్రభాతవార్త** స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ నెలలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్‌ను జిల్లా స్థాయిలో విజయవంతం చేయాలని కమిషనర్ వికాస్‌మర్మత్ ఆకాంక్షించారు.సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్,బ్యాడ్మింటన్,వాలీబాల్,కబడ్డీ,ఖోఖో క్రీడలను నిర్వహించనున్నారని తెలిపారు.కిందస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నాకౌట్ పద్ధతిలో క్రీడలను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసారని కమిషనర్




వివరించారు.క్రీడల నిర్వహణకు అవసరమైన మెటీరియల్ వందశాతం సిద్ధంగా ఉందని,ఈ నెల 15వ తేదీలోగా కావాల్సిన సదుపాయాల నివేదికలను అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్,నోడల్ అధికారి కూర్మనాథ్ నేతృత్వంలో నెల్లూరుజిల్లా పరిధిలో నిర్వహించనున్న టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన మైదానాల ఎంపిక,కోచ్‌లు,వ్యాయామ ఉపాధ్యాయుల ఎంపిక,క్రీడా సామాగ్రి పంపిణీ,క్రీడాకరులకు వసతి,భోజనం,రవాణా తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన కమిటీలు సమన్వయంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు.వార్డు సచివాలయాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించి ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్‌లో ఆసక్తిగల క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మెట్టప్రాంత రైతులకు అందుబాటులో బ్యాంక్ సేవలు

**అనుమసముద్రంపేట,నవంబర్3,ప్రభాతవార్త :**మెట్టప్రాంత రైతులకు నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏఎస్‌పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సొసైటీ బ్యాంక్‌ను ఆయన ప్రజా ప్రతినిధులు, బ్యాంక్ ఉన్నతాధికారులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బ్యాంక్ భవనాన్ని పరిశీలించారు. బ్యాంక్ అధికారులు తమ బ్యాంక్ ద్వారా అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి వివరించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఏఎస్‌పేటలో ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకరైతులకు ఇలాంటి బ్యాంకుల ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నారని , రైతులకు త్వరితగతిన రుణాలు అందించేలా బ్యాంక్ అధికారులు కృషి చేస్తున్నాన్నారు. ఇలాంటి బ్యాంకులను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఏఆర్పటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ సిఇఒ ను కోరుతున్నామని పర్యాటక ప్రాంతమైన ఏఎస్‌పేట దర్గా పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే ప్రభుత్వంలో హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామని తప్పకుండా



ఏఎస్‌పేట మండల రైతులకు నీటిని అందిస్తామన్నారు. పొదుపు గ్రూపులకు ఈ బ్యాంక్ ద్వారా 7,8,9 శాతినికే రుణాలు అందజేస్తామని బ్యాంక్ అధికారులు తెలపడంతో గృ నిర్మాణదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎటిఎం ద్వారా 24గంటలు నగదు తీసుకునే అవకాశం ఉండడంతో యాత్రా స్థలమైన ఏఎస్‌పేటకు వచ్చే యాత్రికులకు కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. బ్యాంక్‌లో నగదు డిపాజిట్ చేఇన బ్యాంక్ అంకౌంట్ ఒపెన్‌చేసినా బంగారు తాకట్టు రుణాలు పొందిన వారికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, స్థానిక సర్పంచ్ షేక్ తాజున్నీసా జిలానీబాషా, మాజీ సొసైటీ చైర్మెన్ కాటంరెడ్డి నర్శింహారెడ్డి, రాజవోలు సొసైటీ చైర్మెన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానిబాషా, యువ నాయకులు షేక్ షౌకత్‌అలీ, మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్‌బాషా, ఉంగరాల కాలేషా, సూరా శ్రీనివాసులురెడ్డి, మండలంలోని ఇతర నాయకులు , కార్యకర్తలు, డిసిసిబి బ్యాంక్ జిల్లా ఇన్‌చార్జ్ సిఇఒ జి.ఎం.సరిత, జనరల్ మేనేజర్ ఉషారాణి, డిజిఎం మధుసూధన్‌రావ్, బ్యాంక్ మేనేజర్ వెంకటసుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. బ్యాంక్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని బ్యాంక్ అధికారులు, వైకాపా నాయకులు ఘనస్వాగతం పలికి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన నేడే

**ఆత్మకూరు,నవంబర్3,ప్రభాతవార్త :** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో శనివారం పర్యటిస్తారని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 67వ రాష్ట్రస్థాయి పాఠశాలల స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ 14,17,19 సంవత్సరాల లోపు బాలికల బాల్ బాడ్మింటన్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాల్గొంటారని, 11.30గంటలకు ఆత్మకూరు మండలం బోయిల చిరువెళ్ల లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, సాయంత్రం 4గంటలకు అనంతసాగరం మండల గార్లదిన్నెపాడు , ఇనగలూరు గ్రామాల్లో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## బెట్టకొచ్చిన మినుమ పంట

**వలేటివారిపాలెం నవంబరు 3, ప్రభాతవార్త :** మండలంలో గత నెల కిందట సాగుచేసిన మినుమ పైరు ప్రస్తుతం బెట్టకొచ్చిందని మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్‌కుమార్ అన్నారు. వారం రోజుల్లో వర్షం పడకపోతే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మండలంలోని అంకభూపాలపురంలో వేసిన మినుమ పంటను శుక్రవారం హేమర్ భరత్‌కుమార్ పరిశీలించారు.ఇందుకవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం జరిగిన రైతు సలహామండలి సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.ప్రస్తుత వర్షాభావ పరిస్థితి వలన ఎర్రనేలల్లో సాగుచేసే మినుమ పంటకు అదును దాటిపోయిందన్నారు. దీనికి ప్రత్యామ్నయంగా రైతులు జొన్న,నువ్వు,ఉలవ పంటలను సాగుచేయాల్సిందిగా సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలు లభ్యత నిమిత్తం రైతు భరోసా కేంద్రాలనుంచి ప్రతపాదనలు పంపామని భరత్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చల్ అసిస్టెంట్ పి.నాగరాజుతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## 'సజ్జల' బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇప్పిస్తాననడం దళితులకు ద్రోహం చేయడమే




**కావలి, నవంబరు 3 ప్రభాతవార్త :** సజ్జల రామకృష్ణారెడ్డి బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికేట్లు త్వరలో ఇప్పిస్తాననడం దళితులకు ద్రోహం చేయడమేనని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి విమర్శించారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లి మాట్లాడారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన బుడగ జంగాల సభలో సజ్జల రామకృష్ణారెడ్డి బుడగ జంగాలను ఎస్సీలో చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపించి వున్నామని త్వరలో మీకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇప్పిస్తానని, అలాగే శంభన కాపులకు కూడా ఎస్సీ సర్టిఫికేట్లు ఇప్పించామని చెప్పడం దారుణమైన విషయమన్నారు. దళిత కులాల్లో ఇతర కులాలను చేర్చి ఎస్సీ రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్‌లో మూడు కులాలను చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించారన్నారు. ఎస్టీలలో గిరిజన తెగల్లో బోయలను చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపామని 15 రోజుల్లో అందరికి తాత్కాలిక ప్రాతిపదికన ఎస్సీ,ఎస్టీ సర్టిఫికేట్లు ఇప్పిస్తామని చెప్పడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనన్నారు. అదే సభలో ఎస్సీలు మాకు వ్యతరేకంగా వున్నారు కాబట్టి మీరైనా భారీ మెజార్టీతో జగనన్నను గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం అప్రజాస్వామికమన్నారు. ఇప్పటికే ఎస్సీ,ఎస్టీలలో రిజర్వేషన్లలో దొంగ సర్టిఫికేట్ల బెడద వుందన్నారు. రైల్వే ఉద్యోగుల్లో 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 35 శాతం దొంగ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు చేస్తూ అసలైన దళిత, గిరిజనులకు రిజర్వేషన్లు చెందకుండాపోతున్నాయన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటన తీసుకుని తహశీల్దార్ కార్యాలయాలలో సర్టిఫికేట్లు తీసుకుని ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. ఒకసారి ఉద్యోగం పొందిన తర్వాత ఎట్టి పరిస్థితులలో తీసి వేయకూడదని సుప్రీంకోర్టు ఆర్డర్‌ను అడ్డంపెట్టుకొని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. అసలైన దళిత, గిరిజనులు ఉపాధి పనులు, కూలి పనులు చేసుకుని ఆర్థికంగా చితికిపోయి ఉపాధి లేక కునారిల్లుతున్నారన్నారు. జగనన్న లేనిపోని కొత్తకొత్త కులాలను తీసుకువచ్చి ఎస్సీలో చేరుస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగస్తుల బిడ్డలు మాత్రమే అన్ని సౌకర్యాలు పొందడంతో కింది దళితుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఏ కులాన్ని చేర్చినా దళితులు ఉద్యమించక తప్పదని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, నారుబోయిన ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## నేతలకు ఘన సన్మానం



**బుచ్చి నవంబర్ 3 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్,కంతా అనంతమ్మ నేతలకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంకు చైర్మెన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, మోర్ల మురళీ, కోడూరు మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ అల్లాబక్ష, కౌన్సిలర్లు నాగరాజు,యానాధిరెడ్డి,షేక్ షకిలాబేగం, బిట్రగుంటప్రమీలమ్మ,మోర్ల జయంతి, కో ఆప్షన్ మెంబర్ షేక్ .ఇర్షాద్, పుట్టా లక్ష్మీకాంతమ్మ, శ్రీదేవి, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరమ్మ,గుంటూరు వెంకటేశ్వర్లు, నరసింహులు, మైనార్టీనాయకులు రసూల్‌ని ఘనంగా సన్మానించారు.

## 'దేశం'నేతలపై కేసులు బనాయించడం అమానుషం



**వింజమూరు, నవంబర్3, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదలైన సందర్భంగా ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జలదంకిలో సంబరాలు చేసుకుంటున్న టిడిపి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుపై, ఇతర నేతలపై జలదంకి పోలీసులు కేసు నమోదు చేయడం అమానుషమని వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అరాచకపాలన రాష్ట్రంలో నడుస్తుందన్నారు. వ్యక్తుల భావ స్వేచ్ఛకు సంకెళ్ళు వేస్తున్నారన్నారు. టిడిపి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా బొల్లినేని వెంకటరామారావు ఇతర నేతలతో జలదంకి పట్టణంలో సంబరాలు చేస్తుంటే స్థానిక ఎస్ఐ అడ్డుకొని మూడురోజుల తర్వాత కేసు నమోదు చేయడం వ్యక్తుల ప్రాథమిక హక్కును హరించడమేనన్నారు. అక్టోబరు 30న వైసిపి నేతలు సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా నానా హంగామా సృష్టించినప్పటికీ పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించి నేడు బాబు బెయిల్‌పై వచ్చిన సందర్భంగా ప్రశాంతంగా సంతోష సంబరాల్లో ఉన్న తమపట్ల ఆంక్షలు విధించడం శోచనీయమన్నారు. ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా అని సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు మంచి పద్ధతి కాదన్నారు. బొల్లినేని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎక్కడ కూడాఆ అక్రమ కేసులు బనాయించడం చేసిన దాఖలాలు లేవన్నారు. నేడు సంబరాలు చేసుకుంటున్నవారిపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మాజీ మండల అధ్యక్షుడు గూడా నరసారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ వాసునాయుడు, మండల బిసి సెల్ అధ్యక్షుడు ఓంకారం వేణుగోపాల్, వింజమూరు మండల యూనిట్ అధ్యక్షుడు కొండపల్లి వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు ఫుడ్‌కంట్రోల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 3, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ లైసెన్స్‌ల జారీలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతోనే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలోని పలు రికార్డులను స్వాధీనపరుచుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు. అసిస్టెంట్ కంట్రోలర్ కార్యాలయ సిబ్బంది నుండి పలు వివరాలను ఆరా తీస్తూ.. క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అయితే అసిస్టెంట్ ఫుడ్ కార్యాలయంలోనే కాక, కార్యాలయ సిబ్బంది వాహనాలను సైతం తనిఖీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ దాడుల నేపథ్యంలో కార్యాలయంలో పలు ఉద్యోగులు కూడా సైతం బెంబేలెత్తిపోయి పరుగులు తీశారు. సోదాల్లో ఏసీబీ డీఎస్పీతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం శిలాపలకంలో నరేంద్రమోడీని విస్మరించడం సరికాదు

**బుచ్చి నవంబర్ 3ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బెజవాడగోపాల్‌రెడ్డి పార్కు సెంటర్ నగర బిజెపి అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ ఆద్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీకి పాలాభిషేకం చేశారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి సంబందించి భారత ప్రధాని నరేంద్రమోడీ అమృత్ 2.0 పథకం కింద 15 వ ఆర్థిక సంఘం నిదుల నుండి మొత్తం 70 శాతం నిధులు కేటాయించడం జరిగింది. ఈ పథకానికి అటల్ బిహార్ వాజపాయి స్వచ్ఛ మంచినీటి పంపిణి స్కీం అని పేరు నామకరణం చేసి కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్రమోడీ అమృత 2.0 నిధులు కేటాయించడం జరిగింది. ఈపథకానికి సంబందించి అధికార పార్టీనాయకులు ప్రోటోకాల్ పాటించకుండా ఎక్కడ భారతప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన నిధుల గురించి ప్రస్తావించకుండా ఉండడం సరికాదని వారు తీవ్రంగా ఖండించారు. ఈస్కీంకు సంబందించి 60 కోట్ల రూపాయాలు కేంద్రం నిధులు ,కేంద్రం నిధులతో మంజూరు అయిన పథకం విషయంలో భారతప్రధాని నరేంద్రమోడీ ప్రస్తావించక పోవడం దారుణమని అన్నారు.ఈపథకం ద్వారా ఏర్పాటు చేసిన కుళాయిలకు ఎటువంటి పన్ను మున్సిఫల్టీకి కట్టాల్సిన అవసరం లేదని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు చేవూరు వినయ్‌నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సోమా లక్ష్మయ్య, మున్సిపాల్టీ ప్రధానకార్యదర్శి గంగపట్నం శ్రీనివాస్‌తేజా, మండల ఉపాధ్యాక్షులు సందల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు రవీంద్ర,బిజెపి సీనియర్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు

**సైదాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కలిచేడు పంచాయతీ పరిధిలో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్తూ ఆయా కుటుంబ సభ్యులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బుక్‌లెట్‌ను లబ్దిదారులకు అందించారు. గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి పేదవారికి అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని తెలిపారు. ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీనివాసులు, మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, మండల జేసీఎస్ కన్వీనర్ కుంటమడుగు శ్రీనివాస్ రాజు, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గుమ్మడి వీరాస్వామి, భాస్కరరావు, శివకుమార్, సుబ్బారెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, మన్నారపు వీరాస్వామి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అమృత పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు బహిరంగంగా సమాధానం చెప్పాలి



**కావలి, నవంబరు 3 ప్రభాతవార్త :** కావలిలో ప్రజల తాగునీటి కోసం మంజూరైన అమృత పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు బహిరంగంగా సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు డిమాండ్ చేశారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 17వ వార్డు బుడమగుంట కాలనీలో బుధవారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం టిడిపి శ్రేణులతో కలిసి మాలేపాటి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీలో పేర్కొన్న అంశాలను తెలియజేస్తూ రాబోయే ఎన్నికలలో చంద్రబాబుని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. సంవత్సరానికి తెలుగుదేశం పార్టీ ఇచ్చే ఆదాయాన్ని తెలియజేస్తూ బాండు రూపంలో వారికి అందించారు. ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ కావలి పట్టణ ప్రజల తాగునీటి సౌకర్యం కోసం మంజూరైన అమృత పథకాన్ని ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. ఈ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా వుందన్నారు. ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైప్‌లైన్ సౌకర్యం వున్నా టాంకర్లపై వచ్చే ఆదాయం కోసం ఇక్కడి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. దోమలతో ఒక్కచోట పది నిమిషాలు కూడా కూర్చోలేకపోతున్నామన్నారు. అధికార యంత్రాంగం దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలేపాటితో పాటు టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, శానం హరి, కాకి ప్రసాద్, బుడమగుంట టిడిపి నాయకులు పులిమి భాస్కర్‌రెడ్డి, మారుపూడి గోపి, గుండాబత్తిన నందకుమార్, మారుపూడి అవినాష్, సాధిక్, శీనయ్య, కార్తీక్, శ్రీకాంత్, శేషారెడ్డి, తుమ్మల హరీష్, గునుపూడి కృష్ణ, నలమోతు శ్రీనివాసులు, కట్ట కళ్యాణ్, స్వర్ణ మహేష్, జి.వి.సురేంద్ర, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌ను సియంగా చేసుకుంటే కావలి కనకపట్నం ఖాయం

**కావలి రూరల్, నవంబరు 3 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎమ్మెల్యేని గెలిపించుకుని ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్‌ను చేసుకుంటే బ్రహ్మం గారు చెప్పినట్లు కావలి కనక పట్నం అవడం ఖాయమని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. కావలి 14వ వార్డు టీచర్స్ కాలనీలో ఆ వార్డు ఇన్‌చార్జ్ ఆలా శ్రీనాథ్, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జనసేన ఆశయాలను తీసుకెళ్లారు. అనంతరం అళహరి సుధాకర్ మాట్లాడారు. గత కొంతకాలంగా వివిధ వార్డులలో జనం కోసం జనసేన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఏడు పార్టీ సిద్ధాంతాలను, ఆ వార్డులోని సమస్యలను ప్రింట్ చేసి కరపత్రాలను అందజేస్తూ పవన్‌కళ్యాణ్‌ను సియంగా చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నా మన్నారు. ప్రజల నుండి విశేష స్పందన వస్తుంద న్నారు. రానున్న ఎన్నికలలో గాజు గ్లాసుపై తప్పకుండా ఓటు వేస్తామని చెప్పడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుసుకొని పాల్గొన్న కళ్యాణికి కృతజ్ఞతలు తెలిపారు.జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు నాగార్జున, అధికార ప్రతి నిధి రుషికేష్, కావలి రూరల్ అధ్యక్షులు వెంకయ్య, కోఆర్డినేటర్ సుధీర్, బాబురావు, జాని, మల్లి, జిలా నీ,రాజ, షమ్మి, ఆది, ప్రవీణ్, కెఎస్ఎస్ అధ్యక్షులు సాదు శ్రీధర్, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, శ్రీను పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘం 5వ వార్షికోత్సవ వేడుకలు

**చేజర్ల,నవంబర్3,ప్రభాతవార్త :** మండలంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యుల 5వ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా ఎపిఎం సర స్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చేజర్ల మం డలంలో అన్ని గ్రామాల్లో 160రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యుల గ్రూపులున్నాయి. 2017లో రైతు ఉత్పత్తిదారుల సంఘం గ్రూపులను ఏర్పాటు చేశారు.ఇప్పటికి 5సంవత్సరాలు పూర్తిచేసుకొని 6వ సంవత్సరంలో అడుగుపెట్టడంతో అందుకు సంబంధించి సమావేశం నిర్వహించారు.

అన్ని గ్రుపుల్లో ఉన్న సభ్యులకు ముందస్తుగా తెలియజేసి అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు సభ్యుల్ని నియమిం చాల్సి ఉంది. అయితే అలాంటి నిబంధనలను పా టించకుండా చాలా గ్రామాల్లో గ్రూపు సభ్యులకు తెలియజేయకుండా హడావిడిగా సమావేశం నిర్వ హించి అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను నియమించడం గ్రూపు సభ్యులను విస్మయానికి గురిచేసింది. ఎలాంటి నియమ నిబంధనలు పాటిం చకుండా ఓ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధిని అధ్యక్షునిగా ఎంపిక చేయడం గమనార్హం.ఎంపిక చేసిన తర్వాత సభ్యులందరిచేత ప్రమాణస్వీకారం చేయించారు .ఈ విషయమై జిల్లా ఎపిఎం సర స్వతిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా ప్రజా ప్రతినిధి అనే విషయం తెలియక ఏర్పాటు చేశామని తెలిసిన తర్వాత అతన్ని తొలగించి మరొకరిని ఎంపిక చేశామన్నారు.ఏది ఏమైనా ఈ విషయంపై మండలంలో ఉన్న పలువురు రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు తెలియజేయకపోవడంతో విస్మ యం వ్యక్తం చేస్తున్నారు. రద్దుచేసి నూతన సమా వేశం నిర్వహించి అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికా రులను ఎంపికచేయాలని మండల రైతుఉత్ప త్తిదా రుల సంఘ సభ్యులు కోరుతున్నారు. ఈకా ర్యక్ర మంలోవెలుగు ఎపిఎం సుజిత,సిసిలు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని సత్కరించిన కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు

**కావలి, నవంబరు 3 ప్రభాతవార్త:** కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎనలేని సహకారం అందించారని రెడ్‌క్రాస్ ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలిసి వారు సత్కరించారు.ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ బాధ్యులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి,జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడులు మాట్లాడారు. రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో కాంపొనెంట్ బ్లాక్‌లో ఆధునిక యంత్ర పరికరాలు సమకూర్చడంలోనూ, డిజిటలైజ్ చేయడంలోనూ ఎమ్మెల్యే తమకు సహాయ సలహాలు అందజేశారని తెలిపారు. త్వరలో తలస్సిమియా కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, డిప్యూటీ తహశీల్దార్ వెంకట్రామిరెడ్డి, సాయికుమార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ కిర్మాణికి డాక్టరేట్ అవార్డు రావడం ముస్లింలకే గర్వకారణం



**కావలి, నవంబరు 3 ప్రభాతవార్త** సర్దార్ కిర్మాణికి డాక్టరేట్ అవార్డు రావడం ముస్లింలకే గర్వకారణమని ముస్లిం నేతలు తెలిపారు. కావలి రైల్వే రోడ్డులోని జామియా మసీదులో శుక్రవారం ఇటీవల డాక్టరేట్ అవార్డు పొందిన సర్దార్ కిర్మాణిని జామియా మసీదు అధ్యక్షులు రషీద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు రషీద్‌తో పాటు జాఫర్‌ఖాన్, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీ బాధ్యులు మొగల్ సలీంబేగ్, కాలేషా, మసీద్ ఇమామ్ రషీద్, అన్సర్, షఫీలు మాట్లాడారు. పేద ప్రజలకు సహాయం చేస్తూ సమాజంలో తనకంటూ మంచి వ్యక్తిగా మన్నల్ని పొందిన సర్దార్ కిర్మాణానికి డాక్టరేట్ అవార్డు రావడం చాలా సంతోషంగా వుందన్నారు. భవిష్యత్‌లో ఆయన మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు. ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మినుము పంట పరిశీలన

**వరికుంటపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండలంలోని దక్కనూరు గ్రామంలో సాగులో ఉన్న మినుము పంటను మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ పరిశీలించి, రైతులకు తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావం కారణంగా నీటి ఎద్దడిని ఎదుర్కోనుందేకు రైతులు పంటలపై పోటాషియం నైట్రేట్ (13-0-45 మల్టి-కె) లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున ఎకరానికి రెండు కేజిలను నీటితో స్ప్రే చేసుకుంటే పంట వడలి పోకుండా కాపాడుకోవచ్చనీ అన్నారు. వరికుంట పాడు, విరువూరు రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న శనగ విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసిందన్నారు. ప్రభుత్వం అందించే రైతు భరోసా రెండవ విడత నగదు 7 వ తేదిన ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. వరికుంటపాడు మండలంలో 6565 మంది రైతులకు 1.32 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డైలీ కార్మికులకు నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి



**కావలి, నవంబరు 3 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీలో డైలీ పారిశుధ్య కార్మికులుగా పనులు చేస్తున్న వారికి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదని వెంటనే వారికి చెల్లించాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో డైలీ కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ మేనేజర్ షేక్ సికిందర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు గౌరవాధ్యక్షులు పి.పెంచలయ్య మాట్లాడారు. డైలీ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం చాలా అన్యాయమన్నారు. వీరందరూ నిరుపేదలన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు మున్సిపల్ అధికారులు ప్రతి నెల జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పనులు చేయించుకుంటూ ప్రతి నెల జీతాలు చెల్లించకుండా వారిని ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమైన విషయమన్నారు. అప్పులు తెచ్చుకుని కుటుంబాలు పోషించుకుంటున్నారన్నారు. తెచ్చిన అప్పులు తీర్చలేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే డైలీ కార్మికులకు ఇవ్వాల్సిన నాలుగు నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలా చెల్లించని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహం, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తురక శీనయ్య, బిడదల మహేష్‌లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన గృహ నిర్మాణాల విషయమై ఏఈ మాధవరావుతో ప్రత్యేకంగా సమీక్షించి టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో నిర్మాణాల విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయని వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా సచివాలయాల వారీగా గృహ నిర్మాణ శాఖ పనితీరుపై సమీక్షించారు.

## మండలంలో ప్రశాంతంగా సీస్ పరీక్ష



**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో శుక్రవారం 48 కేంద్రాల్లో నిర్వహించిన స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే 2023 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం ఈ కేంద్రాల్లో 1285 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతూన్నరు. 3,6,9 తరగతులకు సంబంధించిన విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసేందకే ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రహీమ్ తెలిపారు. మండలంలోని పరీక్షా కేంద్రాలను కోవూరు ఎంపీడీవో శ్రీహరి, ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ, తదితరులు పరిశీలించారు.

## రైతులు నారు పోసుకునే ముందు విత్తనశుద్ధి తప్పనిసరి



**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఇందిరావతి మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాలోట్ల డాక్టర్ వైఎస్సార్ రైతుభరోసా రెండవ విడత అర్హుల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా వారి పంట వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులు ఉన్నారు.

## పాత కేసులో నిందితుడు రిమాండ్‌కు..




**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కేసులో తప్పించుకుని తిరుగాడుతున్న షేక్ మస్తాన్ వలి అనే నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగిందని ఎస్ఈబీ సీఐ నరహరి తెలిపారు. ఈ మేరకు న్యాయమూర్తి నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తూ ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## హమాలీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రైవేట్ గోదాముల్లో పనిచేస్తున్న కార్మికులు తమ కూలీ రేట్లను పెంచాలని కోరుతూ ఇనమడుగు సెంటర్‌లోని గోదాముల వద్ద గత 9 రోజులుగా ఆందోళన చేస్తున్నా యాజమాన్యం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరికాదని, వారు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. స్థానిక గోదాముల్లోని నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో హమాలీ కార్మికులకు బస్తాకు 7 రూపాయలు ఇస్తుండగా కోవూరు మండలంలోని ప్రైవేట్ గోదాముల్లో పనిచేస్తున్న కార్మికులకు బస్తాకు 2.90 రూపాయలు మాత్రమే ఇస్తున్నారన్నారు. తమ కూలీ పెంచాలని ఆందోళన చేస్తున్న హమాలీలను పక్కనపెట్టి ప్రైవేట్ గోదాముల యాజమానులు బయట ప్రాంతం నుంచి కూలీలను తెచ్చి వారితో పనులు చేయించుకోవడం తగదన్నారు. గత 9 రోజులుగా కార్మికులు తమ డిమాండ్ల కోసం ఆందోళన చేస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులు ప్రైవేట్ గోదాముల యాజమానులతో చర్చలు జరిపి ఇరువురికి ఆమోదయోజ్యమైన పరిష్కారం కనుగోనాలన్నారు. టీడీపీ నాయకులు విజయ్, నిరంజన్‌రెడ్డి, ఎస్‌కే వహీద్, రియాజ్, కలామ్, భగవాన్, తదితరులు ఉన్నారు.

## చేనేత ప్రతిభావంతులకు అండగా ఉంటాం



**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన విద్యార్థిని ఆకురాతి చరిత నారాయణ మెడికల్ కళాశాలలో డెంటర్ కోర్సు చేరేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్, చేనేత ఉద్యోగుల ప్రొఫెషనల్ సంక్షేమ సంఘం దృష్టికి వచ్చింది. ఈ మేరకు చరిత 4 సంవత్సరాలు పాటు డెంటర్ కోర్సు చేసేందుకు అవసరమైన నిధులను సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చడం జరుగుతుందని , చేనేత సమాజానికి చెందిన విద్యావంతులు, ప్రతిభా వంతులకు పేదరికం అడ్డు రాకూడదని, మా వంతుగా ఈ సహాయ కార్యక్రమాలు చేస్తున్నామని జాతీయ కోర్ కమిటీ సభ్యులు కేవీ శేషయ్య పేర్కొన్నారు. తొలి విడతగా 80 వేల రూపాయలు నగదును చరితకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పట్టణానికి చెందిన దామెర్ల శ్రీనివాసరావు దంపతులు, చేవూరు శ్రీనివాసులు దంపతులతో పాటు ఊకోటి వేణుగోపాల్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి. మురళి, నారాయణ మెడికల్ కళాశాల మేనేజర్ బి. కోటేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. పరంధామయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు బి. నాగభూషణంలు ఈ నాలుగు సంవత్సరాల పాటు చరితకు నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వీరికి ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.మల్లికార్జున, ఎన్. శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని కోనేటి కయ్యలు ప్రాంతానికి చెందిన సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు కుమార్తెకు వివాహమైంది. ఈ మేరకు నూతన దంపతులను శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీర్వదించి బొకేతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రజత్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత్,, , మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సచివాలయం కన్వీనర్ కె. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఉదయగిరిలో భారీ వర్షం



**ఉదయగిరి, నవంబర్3, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో భారీవర్షం, వర్షాకాలం పూర్తయినప్పటికీ వర్షాలు లేక ఎండకి, ఉక్కపోతకి ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనాన్ని కలిగించింది. దాదాత 6సెమీ. వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. భారీగా కురిసన వర్షం వలన ఉదయగిరిలోని డ్రైనేజీలు, కాలువలు పొంగి నీరు రోడ్డుపైకీ చేరుకున్నాయి. పశువుల మేత కొరకు ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ వర్షం కొంతమేర మేలు చేసిందని చెప్పవచ్చు.

## కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడండి



**ఉదయగిరి, నవంబర్3, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో కుక్కల బెడదవలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గత రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులను వెంబడించాయి. వారి బైక్‌కు కుక్కలు అడ్డురాగా వారు అదుపుతప్పి కిందపడి వారికి తీవ్ర గాయాలైయ్యాయి. గమనించిని స్థానికులు అక్కడ నుండి కుక్కలను వెల్లగొట్టి వారిద్దరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంతేకాకుండా ఈ మధ్య కాలంలో మూడు చుక్కల దుప్పిలు కుక్కల దాడిలో గాయపడి చనిపోయినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారుల తగు చర్యలు చేపట్టి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని వారు కోరారు.

## విద్యార్థుల్లో నైపుణ్యతను గుర్తించడమే లక్ష్యం

వరికుంటపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించడమే లక్ష్యంగా అచివ్‌మెంట్ సర్వే పరీక్షను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి షేక్ షావుద్దిన్ అన్నారు. శనివారం మండంలంలోని 16 పాఠశాలలో 3,6,9 తరగతుల 360 విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచివ్‌మెంట్ సర్వే పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలను మండల విద్యాశాఖాధికారులు షేక్ షావుద్దిన్, సిహెచ్ రమణయ్య లు పర్యవేక్షించారు. పరిశీలకులుగా ఉదయగిరి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ కళాశాల కు చెందిన 22 మంది విద్యార్థులు వ్యవహరించినట్లు ఎంఈఓ షావుద్దిన్ తెలిపారు.

## ఆదరణ కేంద్రంలో టిడిపి నేత వర్ధంతి వేడుకలు

**బిట్రగుంట, నవంబరు 3 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో బోగోలు మేజర్ పంచాయతీలోని అక్కరాజువారికండ్రికకు చెందిన టిడిపి నేత జొన్నలగడ్డ బాలమస్తానయ్య వర్ధంతి వేడుకల్ని శుక్రవారం నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలమస్తానయ్య పార్టీకి చేసిన సేవలు మరవలేవని ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని పేర్కొన్నారు. స్వర్గీయ బాలమస్తానయ్య జ్ఞాపకార్ధం ఆయన సతీమణి ఆదరణ కేంద్రంలో భోజనశాల నిర్మాణానికి 20 వేల రూపాయలు విరాళాన్ని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావుకు అందజేశారు. వర్ధంతిని పురస్కరించుకొని అనాధలకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు లక్కాకుల మాధవరావు, నేతి వెంకట పిచ్చయ్య, మస్తానయ్య కుటుంబ సభ్యులు మౌని, మాధవి, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


### బహిరంగ వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏ.యస్.పేట మండలం, అనుమసముద్రంపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాజా నాయబ్‌రసూల్ వారి దర్గాకు వచ్చు దినసరి వాహనములకు స్టాండ్ ఫీజు వసూలు చేసుకునే హక్కు తేది 01.11.2023 నుండి 31.8.2024 వరకు మరియు 01.10.2024 నుండి 31.10.2024 వరకు రుసుము వసూలు చేసుకునే హక్కును తే.09.11.2023 న గురువారం ఉదయం 11.00 గంటలకు అనుమసముద్రంపేట గ్రామ పంచాయతి కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు ఆ వేలం ధరావత్తు రుసుము చెల్లించి గ్రామ పంచాయతిచే విధించబడిన షరతులు మరియు నిబంధనలు పాటించు పద్ధతిపై వేలం పాట నందు పాల్గొనవచ్చును.

| వ. నెం. | వివరములు | ధరావత్తు రుసుము |
|---|---|---|
| 1 | అనుమసముద్రంపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ హజ్రత్ ఖాజానాయబ్ రసూల్ వారి దర్గాకు వచ్చు దినసరి వాహనములకు స్టాండ్ ఫీజు వసూలు చేసుకుని హక్కు 01.11.2023 నుండి 31.08.2024 వరకు మరియు 01.10.2024 నుండి 31.10.2024 వరకు | రూ. 20,000/- |

సం/- పంచాయతి కార్యదర్శి
అనుమసముద్రంపేట గ్రామ పంచాయతి, ఏ.యస్.పేట మండలం.


## చంద్రబాబుని సీఎం చేయాలి



**నెల్లూరు నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని నేను ప్రజలందరికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసున్నానని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ కోరారు. శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 33వ డివిజనుకి చెందిన స్థానికులు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అయితే తప్ప రాష్ట్రం ఆర్థికంగా గాడిలో పడదని పేర్కొన్నారు. టీడీపీలో అధికారంలోకి వచ్చిన నాటినుంచి కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. కష్టకాలంలో టీడీపీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, హరజత్‌నాయుడు, షేక్ చాన్‌బాష, మౌలాలి, రవి, నరసింహులు, నవీన్‌కుమార్ అరవ మురగ, రమయ్యనాయుడు, బాబునాయుడు, మురగనందం, ఇస్మాయిల్, మహబూబ్‌బాషా, షఫీబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్మాదిలా మారిన జగన్

**నెల్లూరు నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక ఉన్మాదిలా మారాడని, ప్రతిపక్షనేత చంద్రబాబు, ఆపార్టీ నాయకులపై రోజుకో తప్పుడు కేసులు పెట్టడమే అందుకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాబిరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. చంద్రబాబు బెయిలుపై విడుదలైన రోజు నుంచి సీఎం జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, దీంతో రాష్ట్రంలోని ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారన్నారు. జగన్ కక్షతో రగిలిపోతున్నాడని ఆయన నైజాన్ని ప్రజలు అర్ధం చేసుకున్నారన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి ఒక పిచ్చివాడిలా మారి సిఐడిని వైసీపీ ఒక అనుబంధ విభాగంగా మార్చుకున్నాడని ఆయన ఆరోపించారు. ఇప్పటికే స్కిల్‌డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిసినా, మరలా చంద్రబాబుపై మరో కేసును పెట్టడం జగన్ పైశాచిక ఆనందానికి ఇదో నిర్వచనమన్నారు. ప్రశ్నించిన ప్రతి సామాన్యుల నుండి ప్రతిపక్షనేతలపై అక్రమ కేసులు పెడుతూ, అరెస్టులు చేయించడం చూస్తూంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందానే అనేది ప్రజల్లో ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకుని గవర్నర్ జోక్యం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పట్టాభిరామిరెడ్డి కోరారు.

## రాపూరు ఇన్‌చార్జ్ తహశిల్దార్‌గా ఎన్.శ్రీనివాసులు



**రాపూరు, నవంబరు3 ప్రభాతవార్త** రాపూరు మండల నూతన ఇన్‌చార్జ్ తహశిల్దార్‌గా ఎన్. శ్రీనివాసులు శుక్రవారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహశిల్దార్‌గా వున్న ప్రసాద్ శెలవుపై వెల్లడంతో ఆయన స్థానంలో సైదాపురం తహశిల్దార్‌గా పనిచేస్తున్న నాగినేని శ్రీనివాసులను ఇన్‌చార్జ్ తహశిల్దార్‌గా రెవెన్యూ జిల్లా ఉన్నతాధికారులు నియమించడంతోఈ మేరకు ఆయన పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భాద్యతలు స్వీకరించిన తహశిల్దార్ శ్రీనివాసులను డిప్యూటీ తహశిల్దార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్, పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యలయం సినియర్ సహయకుడు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేశారు.

## గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి ఆర్థిక సహాయం



**ఉదయగిరి, నవంబర్3, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం వెంగలరావునగర్‌కు చెందిన బెస్తకాలని నిరుపేద కుటుంబం గువ్వల రత్నయ్య భార్య రమణమ్మకు అనారోగ్యం కారణం వలన రెండు కిడ్నీలు పాడైపోయి నెలూరులోని నారాయణ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఈ మధ్యే ఇంటికి చేరుకుంది. అనారోగ్య కారణరిత్యా మందులు కూడా కొనలేని పరిస్థితిలో గండిపాలెం ఎంపీటీసీ సభ్యులు, మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాల కొండయ్య చౌదరి తక్షణ సహాయంగా పది వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ట్రస్ట్ ప్రతినిధులైన వెంకటేశ్వర్లు, షేక్.గఫూర్ ద్వారా కుటుంబసభ్యులైన గువ్వల రత్నయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు మాట్లాడుతూ తమ అవసరాలను, ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని తమకు ఆర్థిక సహాయం చేసిన గుంటుపల్లి మాలకొండయ్య చౌదరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్క్సిస్ట్ పోరాటాలలో జక్కా వెంకన్న వేగుచుక్క



**కావలి రూరల్, నవంబరు 3 ప్రభాతవార్త** మార్క్సిస్ట్ పోరాటాలలో జక్కా వెంకన్న వేగుచుక్క అని సిపియం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య తెలిపారు. కావలి సిపియం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ జక్కా వెంకన్న 93వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కార్మికులు గంగపట్ల వెంకటేశ్వర్లు, గంగపట్ల చినమ్మలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ భూస్వామ్య రాజకీయాలు, పెత్తందారులు రాజ్యమేలుతున్న రోజులలో పేద ప్రజలకు అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చి నిలిచిన మహనీయుడు జక్కా వెంకన్న అని తెలిపారు. దామరమడుగు గ్రామంలో 1930 నవంబరులో జన్మించిన వెంకన్న చిన్న వయసులోనే గ్రామంలో పెత్తందార్లకు వ్యతిరేకంగా పేదలకు రక్షణగా వుండేవారన్నారు. 1957లో దామరమడుగు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అల్లూరు శాసనసభ్యులుగా రెండు సార్లు గెలుపొంది జిల్లా ప్రజానీకానికి ఎంతో సేవ చేశారన్నారు. అంతేకాకుండా సిపియం పార్టీలో ఎన్నో బాధ్యతలను నిర్వహిస్తూ భూ పోరాటాలతో పాటు ప్రజా సమస్యలు, రైతు సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. వెంకన్న రైతులకు సాగునీరు, గిట్టుబాటు ధరల కొరకు ఎంతో కృషి చేశారన్నారు. పేదలకు భూములు పంచడంతో పాటు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసిన మహానాయకుడు జక్కా వెంకన్న అని తెలిపారు. నెల్లూరు జిల్లాలో మార్క్సిస్ట్ పార్టీ కార్యకర్తలకు ఎంతో ధైర్యాన్ని నింపుతూ పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఆయన లేని లోటు తీరనిదని తెలిపారు. వెంకన్న ఆశయాలు కార్యకర్తలు పునికి పుచ్చుకొని ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఆయన పోరు బాటలో కార్యకర్తలు పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వెంకయ్య, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహం, కె.ప్రభాకర్, ప్రవీణ్, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టండి




**బిట్రగుంట, నవంబరు 3 ప్రభాతవార్త** వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన వేరుశనగ, పత్తి, పెసర, మినుము, నువ్వులు వంటివి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్రం ఎడిఎ జి.లక్ష్మిమాధవి, బి.ఎస్.చక్రవర్తి, యు.గీతాకుమారి, జి.మధురిమలు పేర్కొన్నారు. మండలంలోని బోగోలు బిట్-1,బోగోలు బిట్-3, నాగులవరం, కోవూరుపల్లి గ్రామాల రైతు భరోసా కేంద్రాల పరిధిలో గల రైతులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భూసారాన్ని పెంపొందించుకుంటూ ఆరుతడల ద్వారా పంటని సంరక్షించుకోవాలని తొందర పడి రైతులు వరినారు పోసి నష్టపోవద్దన్నారు. బోర్ల కింద నీటి సౌకర్యం కల్గిన రైతులు వరి యాజమాన్య పద్ధతులు, నారుమడి నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం ఎలా పాటించాలో వివరించారు. జీవ నియంత్రణలో భాగంగా ట్రైకో డెర్మా మిరిడి సులోమోనాస్ ట్రైకో కార్డులు వినియోగంపై అవగాహన కలిగించారు. లింగాకర్షక బుట్టలు వాడి పురుగుల వృద్ధి గమనించి సస్యరక్షణ పద్ధతులను పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం



**కోవూరు, నవంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం పంచాయతీకి సంబంధించి 10వ వార్డు మెంబర్‌గా తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచిన పందిటి శ్రీనివాసులు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసులుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఖాళీ అయిపోతుందన్నారు. మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రజత్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉప సర్పంచ్ మోషా, వైసీపీ నాయకులు విజయకుమార్, ప్రసాద్, సచివాలయం కన్వీనర్ కె. ప్రసాద్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, తదితరులు ఉన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని కోనేటి కయ్యలు ప్రాంతానికి చెందిన సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు కుమార్తెకు వివాహమైంది. ఈ మేరకు నూతన దంపతులను శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీర్వదించి బొకేతో అభినందించారు. వైసీపీ నేతలు ఉన్నారు.

## చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై కేసు పెట్టడం అప్రజాస్వామికం



**నెల్లూరు నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** జగన్ పాదయాత్రలో మద్యపాన నిషేదం విడతలవారీగా చేస్తానని చెప్పి, నేడు గ్రామాల్లో సైతం బెల్టు దుకాణాలను నడిపిస్తూ ప్రతిపక్ష నేతలైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్రలపై గతంలో మద్యంలో అవినీతికి పాల్పడ్డారని కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ నాయకులు కొండూరు పాల్‌శెట్టి, పిఎల్ రావు, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మిలు ధ్వజమెత్తారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పలువురు రాష్ట్ర బీసీ నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు వల్ల గతంలో మద్య వల్ల లోపాయికారి ఒప్పందాల వల్ల రాష్ట్రంలో లోటు ఏర్పడిందని పచ్చి అబద్ధాలు చెపుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఆనాడు తీసుకున్న విధానాలపై సీఎంగా ఉన్న చంద్రబాబు మీద, అదే కేసులో కొల్లుపై కూడా కేసు పెట్టారని విమర్శించారు. ఖచ్చితంగా ఇది బీసీల మీద దాడేనని వారు ఆరోపించారు. బీసీల ఓట్లతో అందలం ఎక్కిన జగన్ ఆర్థికం, రాజకీయంగా బలపడి బీసీలు రాజకీయాల్లోకి వస్తున్నారని, వారిని అణగతొక్కేందుకు ఒక ప్రణాళాకబద్ధంగా వాలంటీర్ల పేరుతో మొదటగా బీసీలకు సంబంధించిన అందుతున్న సంక్షేమ పథాకలను రద్దు చేశారని మండిపడ్డారు. బీసీ ఫెడరేషన్ పేరుతో ఆనాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబులకు అండగా నిలబడి టీడీపీ అస్థిత్వాన్ని కాపాడుతువచ్చారో వారి సమస్యలపై పోరాటాలు చేస్తున్న కొల్లుపై నేడు కావాలనే మద్యంలో కేసులో ఇరికించారని విమర్శించారు. రవీంద్రని రాజకీయాల నుంచి దూరంగా ఉంచి ఆయనను కేసులతో నిర్వీర్యం చేయాలనే ఆలోచనతో అక్రమంగా అరెస్టులు చేస్తే బీసీలందరూ ఏకమై జగన్ అంతు తేలుస్తామన్నారు. బీసీలకు పోరాటతత్వం, ఆత్మగౌరవం ఉందని జగన్ ఇంకా బీసీలను అణగతొక్కాలని చూస్తే సహించేది లేదని వారు తెలిపారు. బీసీలను సంఘటిత పరిచి విద్య కాక, వారిని అనేక రంగాల్లో ముందుకు తీసుకుపోయిన వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. టీడీపీలోని బీసీల నాయకత్వాన్ని చంపాలని, కేసులు పెట్టాలని, వారి అస్థిత్వాన్ని అనుకూలంగా మార్చాలని చూస్తే బీసీలందరం కలిసికట్టుగా జగన్‌ని రాజకీయ సమాధి చేస్తామని వారు తీవ్రస్వరంతో హెచ్చరించారు. బీసీల రిజర్వేషన్లు, నిధులు, 50శాతం వాటా ఇస్తామని వీటన్నింటిని జగన్ ఎవరికి ఇచ్చాడని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో టీడీపీలో ఉన్న వైసీపీని ప్రశ్నిస్తున్న బీసీలను ప్రత్యేకించి జగన్ అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తే చూస్తూ ఊరోకోమన్నారు. బీసీలో ఉన్న అన్నికులాల వారిని అభివృద్ధి చేసేందుకు బీసీ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, తద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందే చంద్రబాబునాయుడన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలందరం కలిసి వైసీపీకి చరమగీతం పాడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కప్పిర రేవతి, కొమారి విజయ, దుర్గంపాటి పద్మజ, బివి లక్ష్మి, తుపాకుల శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అంగన్‌వాడీ ఎగ్జిబిషన్ : మోర్ల సుప్రజ

**బుచ్చి నంబర్ 3 ప్రభాతవార్త** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడీ ఎగ్జిబిషన్‌లు చాలా బాగుంటున్నాయని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు.బుచ్చి నగరపాలక పంచాయితీలో15,14 వార్డుల కౌన్సిలర్లు కంతా అనంతమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేస్తున్న పౌష్టికాహార స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని వారు పేర్కున్నారు. బాలామృతంతో వారు చేస్తున్న కేకు చాలా అద్భుతంగా ఉందని అన్నారు. స్టాల్స్ చూసిన తల్లిలు,గర్భవతులు తమ ఇండ్లలో కూడా ఇలాగే చేసుకోవాలని అన్నారు. సూచనలు ఇచ్చిన సూపర్‌వైజర్ శకుంతలమ్మను, రామకృష్ణానగర్,హోస్‌తోట,.1,హౌస్‌తోట,2 అంగన్‌వాడీ కార్యకర్తలు కవిత,వరలక్ష్మీ,వనజలను అమె అభినందించారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్‌మెన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, మోర్ల మురళీ, కోడూరు మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ అల్లాబక్ష, కౌన్సిలర్లు నాగరాజు,యానాధిరెడ్డి,షేక్ షకిలాబేగం, బిట్రగుంటప్రమీలమ్మ,మోర్ల జయంతి, కో ఆప్షన్ మెంబర్ షేక్ .ఇర్షాద్, పుట్టా లక్ష్మీకాంతమ్మ, శ్రీదేవి, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరమ్మ,గుంటూరు వెంకటేశ్వర్లు,పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## సహజ వనరులను దోచుకోవడమే లక్ష్యంగా వైకాపా పాలన



**నెల్లూరు,నవంబరు3 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకోవటమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వ పాలన సాగుతుందని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. నగరంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు సహజవనరులైన ఇసుక, మట్టి, గ్రావెల్,మెనింగ్ ఇలా దేనిని వదలకుండా అక్రమంగా తరలిస్తూ కోట్లు గడిస్తున్నారన్నారు. పోతిరెడ్డిపాలెం కరకట్టకి రూ.12కోట్ల కాంట్రాక్టు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పనులు ముందుకు సాగటం లేదని ఆరోపించారు. పెన్నా నదీ గర్భం ప్రాంతాలనీ ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలకు గురై కోతకు గురైదన్నారు. పెన్నా తీర ప్రాంతాల్లో ని గ్రామాలు ఇ కోత వలన తరచూ ముంపుకు గురి అవుతు న్నాయని, రానున్న రోజుల్లో కూడా ఇది మళ్లీ సంభవించే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. నెల్లూరు బ్యారేజీ పూర్తిఅ యినా చుట్టు పక్కన రివాల్టు వాల్ నిర్మాణం నత్త నడకన సాగుతుందన్నారు. నవంబరు, డిసెంబరులో ప్రతి ఏట పెన్నాకు వరదలు వచ్చే అవకాశం ఉందని, గతంలో ఈ వరదల కార ణంగా సంతపేట, రంగనాయకుల పేట , మెట్లరేవు తదితర ప్రాంతాల్లో ముంపుకు గురైందని గుర్తుచేశారు. ఈ ప్రాంతంలో వారికి పక్కా ఇండ్లు ఇస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు ఆ అంశానే పట్టించుకోలేదని పేరొ ్క న్నారు. ప్రతి ఏటా ఇరిగేషన్‌శాఖ వారు నిర్వహించాల్సిన సమావేశాలను వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిర్వహించలేదని దుయ్యబ ట్టారు. ఇరిగేషన్ స్థలాలు అన్యాక్రంతం అవుతున్నా పటిట్ంచుకోకుండా ఆశాఖ నిద్రావస్థలో ఉందన్నారు. తమ పార్టీ అధికారంలోని వస్తే సహజవనరులను కాపాడటమే ధ్యేయంగా పనులు చేస్తామని హామి ఇచ్చారు. తమ అధినేతను రానున్న ఎన్నికల్లో అందరూ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు ప్రత్యేక ప్రచార దినములను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్3,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 4,5వ తేదీల్లో నిర్వహించే ఓటరు ప్రత్యేక ప్రచార దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క ఓటరూ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కమిషనర్ వికాస్‌మర్మత్ పేర్కొన్నారు.ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహనా ర్యాలీని స్థానిక వి.ఆర్.కళాశాల మైదానం నుంచి కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు.ఎన్నికల విభాగం బి.ఎల్.ఓలు,అధికారులు,సిబ్బంది ఆధ్వర్యంలో ప్లకార్డులు ,కరపత్రాలు,40వాహనాలతో ప్రచారాన్ని నిర్వహిస్తూ నగర నియోజకవర్గ పరిధిలో గాంధీ బొమ్మ,నర్తకి కూడలి,బోసు బొమ్మ,నాలుగు కాళ్ల మండపం,గుప్తా పార్క్,పుట్టా ఎస్టేట్,ఇరుగాళమ్మ దేవాలయం కూడాలి,అలంకార్ సెంటర్,సిఏఎమ్ స్కూల్,విఆర్‌సి ముత్తుకూరు గేట్ కూడలి,ఆత్మకూరు బస్టాండ్,మైపాడు గేట్,నవాబ్‌పేట మెయిన్‌రోడ్డు,మీదుగా ఈ ప్రచార ర్యాలీ సాగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.ఓటర ప్రత్యేక ప్రచార దినములలో ఉంటారని,జాబితాలో ఓట్లను సరిచూసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఫారం 6,7,8ధరఖాస్తులు అందజేయాలని కమిషనర్ ఆకాక్షించారు.అర్హులైన ఓటర్లు వినియోగించుకుని పరిపూర్ణమైన ఓటరు జాబితా రూపొందించేందుక సహకరించాలని కమిషనర్ కోరారు. ఎన్నికల ఏ.ఈ.ఆర్.ఓ.లు సూపర్‌వైజర్లు,బి.ఎల్.ఓ,లు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్3,ప్రభాతవార్త** పాఠశాల స్థాయి విద్యార్థుల ప్రతిభను తెలుసుకుని,దేశ వ్యాప్తంగా మెరుగైన ప్రమాణాలను రూపొందించేందుకు నిర్వహిస్తున్న జాతీయస్థాయి పరీక్షలను నెల్లూరు ఔ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం పరిశీలించారు.స్థానిక మూలాపేటలోని,వేద సంస్కృతి పాఠశాల,ఈ.ఎస్.ఆర్.ఎమ్ పాఠశాలలు కేంద్రాలుగా 3,6,9,తరగతుల విద్యార్థులకు(స్టేట్ ఎడ్యుకేషన్ ఆచీవ్మెంట్ సర్వే) పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ పరీక్షల ఫలితాలను కొలమానంగా తీసుకుని విద్యా విధానంలో మెరుగైన సంస్కరణలు చేపడతారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తోడేళ్ళుగా వస్తున్న ప్రతిపక్షాలకు ఎన్నికల్లో బుద్ధిచెబుదాం



**కావలి రూరల్, నవంబరు 3 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తోడేళ్ళు లాగా గుంపుగా ప్రతిపక్ష పార్టీలు వస్తున్నాయని ఆ పార్టీలకు బుద్ధిచెబుదామని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సింగిల్‌గా సింహంలా వస్తున్నారని తెలిపారు. కావలి 2వ వార్డు గాయత్రినగర్‌లోని నలంద పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. 2వ వార్డులోని ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి ఆరా తీశారు. బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో విశేష కృషి చేసిన పలువురు డాక్టర్లను, నర్సులను, ఆశావర్కర్లను,వాలంటీర్లను, మెప్మా ఆర్పీలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేద ప్రజలకు మంచి జరగాలనే ఉద్దేశంతోనే ఇంటింటికి వైద్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని తెలిపారు. కావలి నియోజకవర్గంలో తనను మూడవ సారి మంచి మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్‌కు కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మున్సిపాల్టీ తరపున మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, డిఇ సాయిరామ్‌లు మొక్కను అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, వైసిపి నాయకులు పందిటి కామరాజు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, వడ్లమూడి వెంకటేశ్వర్లు, దామిశెట్టి శ్రీనివాసులునాయుడు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, షేక్ షాహుల్, డేగా రామయ్య, షేక్ నాయబ్‌రసూల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లగుంట మోహన్‌రావుని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి రూరల్, నవంబరు 3 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడుకు చెందిన కల్లగుంట మోహన్‌రావు ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. యాక్సిడెంట్‌కు గల కారణాలను తెలుసుకుని ధైర్యంగా వుండాలని కోరారు. ఆయన వెంట వైసిపి నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, పందిటి కామరాజు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చినపుల్లయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి రూరల్, నవంబరు 3 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడుకు శుక్రవారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కావలి జాతీయ రహదారిపై ఓ మహిళ కళ్లు తిరిగి పడిపోయి వుండటాన్ని గమనించారు. ఆయన వెంటనే కారులో నుండి కిందకు దిగి ఆ మహిళను తన కారులో కావలి ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. మహిళను సకాలంలో వైద్యశాలకు తరలించకుండా వుండి వుంటే ఆమెకు ప్రాణహాని వుండేదని వైద్యశాల డాక్టర్లు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందరి ప్రశంసలు

## క్యాన్సర్‌ని ముందే గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుంది

**కావలి, నవంబరు 3 ప్రభాతవార్త** క్యాన్సర్‌ని ముందే గుర్తిస్తే చికిత్స సులభమౌతుందని, ప్రాణాపాయం కూడా తప్పుతుందని నెల్లూరు రెడ్‌క్రాస్ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మి తెలిపారు. కావలిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ సహకారంతో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి శ్రవణ దృశ్య మధ్యమం ద్వారా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలలో ప్రజల జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో జరిగిన పెనుమార్పుల కారణంగా క్యాన్సర్ వ్యాధి బాధితులు పెరిగారన్నారు. దూమపానం, పొగాకు వినియోగం వల్ల వచ్చే క్యాన్సర్ దుష్ఫలితాల వీడియోలను ప్రదర్శించారు. స్వీయ పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని గుర్తించడంపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, ప్రిన్సిపాల్ షేక్ బీబావలి, అధ్యాపకులు డాక్టర్ యం.సాంబశివయ్య, క్యాన్సర్ ఆసుపత్రి కౌన్సిలర్ గంగ కన్యాకుమారి, స్టాఫ్ నర్సు పులిమి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



## టిట్కో గృహాలు లబ్ధిదారులకు అప్పగింత

**కందుకూరు,నవంబర్3,ప్రభాతవార్త** నిరుపే దలందరికీ గృహనిర్మాణ సదుపాయం కల్పిస్తున్నట్లు శాసనస భ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి తెలియజేశారు.శుక్రవారం ఉదయం జి+3 గృహసముదాయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లులేని వారందరికీ ఇంటి వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

ఇందులో భాగంగా గతంలో కందు కూ రులో చాలమందికి నిరుపేదలకు నివాస స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు.ఇదే విధంగాటిట్కో జి+3 గృహాలు గతంలోనే నిర్మించారని,కొన్ని అనివార్య కారణాల వల్ల లబ్ధిదారులకు సకాలంలో అందించలేకపోయామని గుర్తుచేశారు.అయితే పూర్తిస్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులందరినీ పిలిపించి స్వయంగా ఈ గృహాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు.బేధవిభేదా లు,రాజకీయాలకు తావులేకుండా కందుకూరులో టిట్కో గృహాలు అందించామన్నారు.నిరుపేదలందూ ఈ గృహాలలో చేరి తమ కార్యకలాపాలు నిర్వ హించుకోవచ్చునని తెలిపారు.

